అంజన్న ఆశీస్సులు అందరిపై ఉండాలి

మహ్మదాబాద్ : రథోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

మహ్మదాబాద్/హన్వాడ, మే 22 : మహ్మదాబాద్ మండలం గాధిర్యాల్‌లో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మూడు రోజులుగా ఉత్సవాలు జరుగుతున్నాయి. గురువారం తెల్లవారు జామున గ్రామస్తులు ఆంజనేయ స్వామివా రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలకు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి ప్రతిఒక్కరూ భక్తిభావం అలవర్చుకోవాలన్నారు. అదేవిధంగా హన్వాడ మండలం దచ్చక్‌పల్లిలో నూతనంగా నిర్మించిన అభయ వరదాంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలకు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి హాజరై ఆంజనేయ స్వామికి పూజలు చేశారు. కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచులు వెంకట్రాంరెడ్డి, అంజిలమ్మ, మండలాధ్యక్షుడు భిక్షపతి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు హన్మంతుగౌడ్, మాజీ ఎంపీటీసీ రాములు, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ నర్సింహారెడ్డి, నాయకులు మహేందర్, వెంకటేశ్, హన్మయ్య ఉన్నారు.

The Governing Council of the Conference of THE MENNONITE BRETHREN CHURCH OF INDIA
Regd.No.63/1958 No. 2-2-130, MB Mission Compound, Mahabubnagar-509001, Telangana, INDIA.
www.mbindia.org
PUBLIC NOTICE
(Under the Reconciliation and Arbitration Act, 1996)
In the Matter of The **Governing Council of the Conference of the Mennonite Brethren Church of India (GCCMBCI)**, a Society Registered under the then Hyderabad Societies Registration Act, No. 1 of 1350 Fasli presently The Telangana Societies Registration Act, 2001. Registration No: 63 of 1958
Registered Address: No.2-2-130, MB Mission Compound, Mahabubnagar-509001
Subject: Initiation of Reconciliation/ Arbitration Proceedings.
Take Notice that pursuant to the provisions of the Reconciliation and Arbitration Act, 1996, in accordance with the Scriptures and Bye-Laws and as per the provisions Under Section 23 of the Telangana Societies Registration Act, 2001, reconciliation and arbitration proceedings have been initiated to resolve internal disputes concerning the affairs of the Society.
The said proceedings are being undertaken to amicably settle issues concerning administrative control, financial and asset management and leadership disputes.
All concerned parties, including Member Churches under the Governing Council, Field Committees office-bearers of all the Boards and Ministries and stakeholders are hereby informed that:
1. The reconciliation process shall commence from 10th June, 2025 to 11th October 2025.
2. The objective of these proceedings is to ensure fair, just, and peaceful resolution as per Biblical Principles of reconciliation and legal framework.
3. Detailed rules of engagement for reconciliation, constitution of sub-committees and procedures for amicable settlement will be initiated from 10th June 2025 after due deliberations with all stakeholders under GCCMBCI.
This notice is being published for transparency and to notify all concerned, about the initiation of the reconciliation/arbitration process.
For Further Information Please Contact:
G.Jai Paul Convenor-Arbitration and Reconciliation Governing Council of the Conference of The Mennonite Brethren Church of India. Contact No: +91 9703224635
Email:gccmbci@gmail.com
Date: 22 May 2025.
Place: Mahabubnagar.
Published by
G.Jai Paul - Secretary
Governing Council (Ad-hoc Committee)
Conference of the Mennonite Brethren Church of India

తెలంగాణ తొలి సంఘసంస్కర్త భాగ్యరెడ్డివర్మ

- నారాయణపేట కలెక్టర్ సిక్తాపట్నాయక్
- భాగ్యరెడ్డివర్మకు ఘననివాళి

నారాయణపేట, మే 22 : అణగారినవర్గాల అభ్యున్నతికి పాటుపడిన తెలంగాణ తొలి సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ అని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. భాగ్యరెడ్డి వర్మ జయంతి సందర్భంగా గురువారం కలెక్టరేట్‌లో భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ దళిత సమాజోద్ధరణ, అంటరానితనం, మహిళలు, బాలికల విద్య ఎంతగానో కృషి చేశారని, జోగిని వ్యవస్థను తొలగించడానికి పాటుపడ్డారని తెలిపారు. లాగే ఎస్సీ కార్యాలయంలో ఎస్సీ యోగేశ్ గౌతమ్ భాగ్యరెడ్డివర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ఆర్డీవో రాంచందర్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఉమాపతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, ఏవో జయసుధ, డీపీఆర్వో రషీద్, అదనపు ఎస్సీ రియాజ్‌హుల్‌హక్, ఆర్ఎస్సైలు శివశంకర్, మద్దయ్య పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్‌లో..

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మే 22 : దళిత ఉద్యమ పితామహుడు భాగ్యరెడ్డివర్మ అని పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ జీఎన్. శ్రీనివాస్ కొనియాడారు. గురువారం పీయూ పరిపాలన భవనంలో భాగ్యరెడ్డివర్మ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ రమేశ్‌బాబు, అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ చంద్రకిరణ్, పరీక్షల నిర్వహణ అధికారి ప్రవీణ, అడిషనల్ కంట్రోలర్ శాంతిప్రియ, సంయుక్త సంచాలకురాలు విజయలక్ష్మి, ప్రిన్సిపల్స్ కరుణాకర్‌రెడ్డి, రవికాంత్, ఏఆర్ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ రవీందర్, నాన్‌టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌జీ, పాల్గొన్నారు.

నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట/జడ్చర్లటౌన్, మే 22 : నవాబ్‌పేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం భాగ్యరెడ్డివర్మ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధికారులు, సిబ్బంది భాగ్యరెడ్డివర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సమాజానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా జడ్చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భాగ్యరెడ్డివర్మ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీవో భద్రునాయక్, సూపరింటెండెంట్ గోవిందర్‌రెడ్డి, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది అయూబ్‌ఖాన్, ప్రసాద్, సంపత్‌కుమార్, దేవయ్య, జంగయ్య, శివకుమార్, అనురాధా పాల్గొన్నారు.

నారాయణపేట : భాగ్యరెడ్డికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

నారాయణపేట టౌన్, మే 22: వర్షాకాలంలో ఎలాంటి నష్టాలు జరుగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్లు, కల్వర్టుల పటిష్టతపై రిపోర్టు ఇవ్వాలన్నారు. విద్యుత్ స్తంభాలు, వైర్లు తదితర వాటిపై ఆ శాఖ అధికారులు సమీక్షించుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు పాత ఇండ్లను గుర్తించి ప్రత్యామ్నాయం చూపాలన్నారు. ఎరువులు, యూరియా అందుబాటులో ఉంచుకోవాలని వ్యవసాయశాఖ అధికారులకు సూచించారు. ఎస్పీ యోగేశ్‌గౌతమ్ మాట్లాడుతూ.. గతేడాది మద్దూర్, మరికల్‌లో అధిక వర్షపాతం నమోదు కావడంతో స్పందించి ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా తగిన చర్యలు తీసుకున్నామన్నారు. అధికారులందరూ హెడ్‌క్వార్టర్ మెయింటైన్ చేయాలన్నారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రోగులకు పౌష్టికాహారాన్ని అందించాలి

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

భోజన పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

మక్తల్, మే 22 : ప్రభుత్వ దవాఖానలో వైద్యం కోసం వచ్చే రోగులకు పౌష్టికాలతో కూడిన ఆహారాన్ని అందించేందుకు నిర్వాహకులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం మక్తల్ ప్రభుత్వ దవాఖానలో ఏర్పాటు చేసిన భోజన పథకాన్ని ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానకు వచ్చే రోగులకు భోజన పథకం ద్వారా అందించే భోజనాన్ని పౌష్టికాలతో కూడిన ఆహారాన్ని రోగులకు అందించాలని నిర్వాహకులకు ఆదేశించారు. అదేవిధంగా రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ దవాఖాన వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి

నారాయణపేట, మే 22: ఉపాధిహామీ కూలీలకు రెండు నెలల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 26న చేపట్టనున్న ఉపాధి కూలీల కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం కోరారు. గురువారం మండలంలోని శేర్నపల్లి, సింగారం శివారులో ఉపాధి హామీ పని ప్రదేశాల ను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు రోజువారి కూలి రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ధర్నాకు ఉపాధి కూలీలు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో నాయకు లు నరహరి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భార్యహత్య కేసులో భర్తకు రిమాండ్

మద్దూర్ (కొత్తపల్లి)మే 22: కొత్తపల్లి మండలంలోని ఎక్కమేడ్‌లో చోటుచేసుకున్న భార్య హత్య కేసులో భర్తను రిమాండ్ చేసినట్లు డీఎస్పీ లింగయ్య తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను డీఎస్పీ మద్దూర్ పోలీస్టేషన్‌లో గురువారం విలేకరులకు వెల్లడించారు. ఎక్కమేడ్‌కు చెందిన స్వామియాదవ్‌కు కోయిల్‌కొండ మండలంలోని మాల్కపూర్‌కు చెందిన పూజ(19)తో ఏప్రిల్ 20న వివాహమైంది. ఈనెల 18న(ఆదివారం) అత్తగారి ఇంట్లో పడుకున్న చోటే రాత్రి 2గంటలకు మృతి చెందింది. పోస్టుమార్టం నిమిత్తం మహబూబ్‌నగర్ జనరల్ దవాఖానకు తరలించి దర్యాప్తు చేపట్టగా.. భర్త స్వామియాదవ్ భార్యతో శారీరకంగా కలిసేందుకు నిరాకరించడంతో గొంతు నిలుమి చంపేసినట్లు నేరం ఒప్పుకున్నాడు. దీంతో భార్య మృతికి కారణమైన నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

తల్లి, కుమార్తె అదృశ్యం : కేసు నమోదు

జడ్చర్లటౌన్, మే 22 : మున్సిపాలిటీలోని శాంతినగర్‌కాలనీలో నివాసముంటున్న ఓ తల్లి, కుమార్తె అదృశ్యమైనట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ కమలాకర్ తెలిపారు. సీఐ కథనం మేరకు జడ్చర్ల మున్సిపాలిటీలోని శాంతినగర్‌కు చెందిన గాయత్రి(22) తన ఏడాదిన్నర వయస్సు కలిగిన కుమార్తె రిహాన్షికతో కలిసి ఈ నెల 15వ తేదీన కుటుంబసభ్యులకు సమాచారం లేకుండా ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. ఆమె కోసం గాలించినా ఆచూకీ లభించకపోవటంతో ఆమె భర్త అన్వేశ్‌కుమార్ గురువారం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మక్తల్, మే 22 : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మక్తల్ మండలం నర్సిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో చోటు చేసుకున్నట్లు ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి అన్నారు. గురువారం విలేకరులతో ఎస్సై మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలోని పాతర్షెడ్ గ్రామానికి చెందిన రామకృష్ణ(36), శైలేష్ ద్విచక్ర వాహనంపై బుధవారం రాత్రి మక్తల్‌కు పని నిమిత్తం వస్తున్న క్రమంలో మక్తల్ మండలం నర్సిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనం, బొలెరో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో రామకృష్ణ అక్కడికక్కడే మృతి చెందగా శైలేశ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సందర్భంగా ప్రథమ చికిత్స నిమిత్తం మక్తల్ ప్రభుత్వ దవాఖానకు తరలించగా మెరుగైన చికిత్స కోసం జిల్లా దవాఖానకు తరలించగా, అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలించారు. మృతుడి రామకృష్ణ భార్య అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కేసు నమోదు

జడ్చర్లటౌన్, మే 22 : మండలంలోని ఉదండాపూర్‌కు చెందిన రాంచంద్రయ్య(62) అదృశ్యమైనట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ కమలాకర్ తెలిపారు. సీఐ కథనం ప్రకారం మండల పరిధిలోని ఉదండాపూర్ గ్రామానికి చెందిన రాంచంద్రయ్య ఏడాదికాలంగా వరంగల్ జిల్లా పరకాల పట్టణంలోని వెంకటయ్యతో పనిచేస్తున్నాడు. ఈనెల 17వ తేదీన స్వగ్రామానికి వచ్చిన రాంచంద్రయ్య తిరిగి ఈనెల 21వ తేదీ రాత్రి వరంగల్ జిల్లా పరకాలకు వెళ్లేందుకు జడ్చర్ల ఆర్టీసీ బస్టాండ్‌కు వచ్చాడు. గురువారం అతడి కుటుంబసభ్యులు రాంచంద్రయ్యకు ఫోన్ చేయగా స్విచ్‌ఆఫ్ రావడంతో అనుమానం వచ్చి వరంగల్ జిల్లా పరకాలలోని వెంకటయ్యకు ఫోన్ చేసి అడుగగా, రాంచంద్రయ్య ఇక్కడికి రాలేదని సమాధానం రావడంతో అతని కుమారుడు శివ జడ్చర్ల పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

మహ్మదాబాద్, మే 22 : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పారదర్శకంగా జరగుతుందని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలో ఆదర్శ గ్రామంగా ఎంపికైన చిన్నాయిపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. చిన్నాయిపల్లిలో 145 ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనట్లు కాగా తక్షణమే నిధులు మంజూరు చేయించి ఇండ్ల నిర్మించడం జరగుతుందన్నారు. అనంతరం మహ్మదాబాద్ బస్టాండ్‌లో నూతనంగా నిర్మిస్తున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. బస్టాండ్ ప్లాట్ ఫారం, సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అదేవిధంగా మండలంలో గాధిర్యాల్‌లో ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాల్లో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్ని స్వామివారికి పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ, పీఏసీసీఎస్ మాజీ చైర్మన్లు శ్రీనివాస్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, సతీశ్‌రెడ్డి, వెంకట్‌రాములు, ముకుందం, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

జీపీవో పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

నారాయణపేట, మే 22: ఈనెల 25న జరిగే జీపీవో పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో జీపీవో పరీక్ష నిర్వహణపై ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈనెల 25న ఉదయం 10:30గంటల నుంచి 1:30గంటల వరకు పరీక్ష ఉంటుందని, పరీక్ష నిర్వహణకు పట్టణంలోని వేద సరస్వతి జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం 109మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్నిసౌకర్యాలు కల్పించాలన్నారు. సమావేశంలో డీటీవో హరిప్రసాద్, ఏవో జయసుధ తదితరులు పాల్గొన్నారు.

జీలుగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

విత్తనాలను అందజేస్తున్న హరలింగం

నవాబ్‌పేట, మే 22 : ప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తున్న జీలుగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోమాల హరలింగం అన్నారు. మండల కేంద్రంలోని రైతు ఆగ్రో సేవా కేంద్రాలకు సబ్సిడీపై వచ్చిన జనుము, జీలుగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ఆయన రిబ్బన్ కట్ చేసి సబ్సిడీ విత్తనాల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నవాబ్‌పేట మండలంలోని వివిధ ఆగ్రో రైతు సేవా కేంద్రాల్లో రైతులకు పంపిణీకి గానూ మొత్తం జనుము 2,510 బ్యాగులు, జీలుగ 2,318 బ్యాగులు వచ్చినట్లు తెలిపారు. 50 శాతం సబ్సిడీపై అందజేసే విత్తనాలు అవసరం ఉన్న రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు, రెండు పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోలు అందజేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణకిశోర్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ తుల్సీరామ్‌నాయక్, నాయకులు రాంచంద్రయ్య, భూపాల్‌రెడ్డి, నర్సింహ, సత్యం పాల్గొన్నారు.

విద్యార్థుల స్థాయిని పెంపొందించాలి


భూత్పూర్ : మాట్లాడుతున్న ఎంఈవో ఉషారాణి

మక్తల్, మే 22 : రానున్న విద్యా సంవత్సరంలో విద్యార్థుల స్థాయిని పెంపొందించాలని మక్తల్ ఎంఈవో అనిల్‌గౌడ్ అన్నారు. నూతన విద్యా సంవత్సరంలో విద్యార్థుల స్థాయిని పెంపొందించాలని తెలంగాణ విద్యాశాఖ ఐదు రోజులపాటు ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గురువారం ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులచే ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉపాధ్యాయులు విద్యార్థులకు తమ సబ్జెక్టుల్లో ఉన్న మెలకువలను నేర్పించాలని సూచించారు. మండలంలోని 135 మంది ఉపాధ్యాయులకు శిక్షణను అందిస్తున్నట్లు ఎంఈవో తెలిపారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాలానగర్‌లో..

బాలానగర్, మే 22 : విద్యార్థులకు విద్యా సామర్థ్యాలను పెంచే విద్యను బోధించాలని ఎంఈవో శంకర్ అన్నారు. గురువారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలో మండలంలోని ఎస్జీటీ, ఎల్ఎఫ్ఎల్‌హెచ్‌ఎంలకు నిర్వహించిన ఐదు రోజులపాటు ఉపాధ్యాయుల వృత్తాంతర శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ శిక్షణా తరగతుల్లో నేర్చుకున్న అంశాలను ఉపాధ్యాయులు తరగతి గదిలో విద్యార్థులకు బోధించాలన్నారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్, మే 22 : విద్యా బోధనలో ఉపాధ్యాయులు నూతన పద్ధతులు పాటించాలని ఎంఈవో ఉషారాణి కోరారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభాన్ని పురస్కరించుకొని ఎస్‌సీఈఆర్టీ(రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణా మండలి) ఆదేశాల మేరకు ఎఫ్ఎల్ఎన్(ఫౌండేషన్ లిటరసీ, న్యూమరసీ) విధానాన్ని పటిష్టంగా అమలు కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఈ సదస్సులను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. విద్యార్థుల చదువు పట్ల పాఠశాలల్లో ఉపాధ్యాయులే కాకుండా ఇంటి వద్ద తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో సీఆర్పీలు ఇక్రాం, ఠాగూర్, నాగేందర్, ఆర్పీలు చంద్రశేఖర్‌రెడ్డి, ఖాదరయ్య, రేఖారాణి, శ్రీనివాసులు, ఆనంద్‌రెడ్డి, పద్మనాభం, రాజ్‌మోహన్, ఇంతియాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్సీ జాబితాలో చేర్చాలి

ధన్వాడ, మే 22 : మురుగు గుడ్లలు ఉతికి జీవిస్తూ దుర్భర జీవితాలు గడుపుతున్న రజకులను బీసీ ఏ గ్రూప్ నుంచి ఎస్సీ జాబితాలో చేర్చాలని నారాయణపేట జిల్లా రజక సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక రజక సంఘం కార్యాలయంలో చాకలి ఎస్సీ సాధన సమితి 8వ వార్షికోత్సవ మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 8న హైదరాబాద్‌లో జరిగే చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర సమావేశానికి రజకులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.

ఇందిరమ్మ ఇండ్లు ఎందుకు మొదలు పెట్టలేదు?

మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిరబోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మే 22 : ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనా ఇంకా నిర్మాణాలు ఎందుకు మొదలు పెట్టలేదు.? క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి కారణాలు విశ్లేషించాలి కదా? అంటూ మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిరబోయి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, నిర్మాణాలు, పురోగతి, బిల్లుల చెల్లింపు తదితర అంశాలపై ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎంపీడీవోల ఆధ్వర్యంలో గృహ నిర్మాణ ఏఈలు, పంచాయతీ కార్యదర్శి, మేస్త్రీలు, లబ్ధిదారులతో గ్రామస్థాయిలో అవగాహన సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. మండల స్థాయిలో ఎంపీడీవో, తాసీల్దార్, లేబర్ అధికారి, గృహనిర్మాణ ఏఈలతో ధరల నియంత్రణ కమిటీలు ఏర్పాటు చేసి ఇందిరమ్మ కమిటీలను భాగస్వామ్యం చేయాలన్నారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సూచించారు. గురువారం ఆయన హైదరాబాద్ నుంచి కలెక్టర్, అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాబోయే మూడు రోజుల పాటు భారీ వర్షాలు, తదుపరి పదిహేను రోజులు జిల్లాలో మోస్తారు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

సమావేశాల్లో అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, డీఎస్‌వో శ్రీనివాస్, డీఎం రవినాయక్, సీపీవో రవీందర్, వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్, జెడ్పీ సీఈవో వెంకట్‌రెడ్డి, డీఆర్‌డీవో నర్సింహులు, గృహ నిర్మాణశాఖ పీడీ భాస్కర్, అధికారులు పాల్గొన్నారు.

శ్రీహరిగౌడ్‌కు పరామర్శ


బాధితుడిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్, మే 22 : మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని సబ్ స్టేషన్‌లో ప్రమాదవశాత్తు ఇన్సులేటర్ తలపై పడి హైదరాబాద్‌లోని యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న కోడూరు గ్రామానికి చెందిన ఆర్టిజన్ శ్రీహరిగౌడ్‌ను మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గురువారం పరామర్శించారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ దవాఖానలో ఘటన వివరాలు తెలుసుకొని, ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఈత చెట్టు మీది నుంచి పడి హైదరాబాద్ కాచిగూడలోని సాయికృష్ణ దవాఖానలో చికిత్స పొందుతున్న కోడూరు గ్రామానికి చెందిన గడ్డం రాములు గౌడ్ పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు.

పీయూ బోధనేతర సిబ్బందికి ఈఎస్ఐ అమలు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మే 22 : పాలమూరు యూనివర్సిటీలో విధులు నిర్వహిస్తున్న నాన్ టీచింగ్ ఉద్యోగులకు ఈఎస్ఐను అమలు చేస్తున్నట్లు వైస్‌చాన్స్‌లర్ జీఎన్.శ్రీనివాస్ తెలిపారు. గురువారం వర్సిటీ పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బోధనేతర సిబ్బందికి ఈఎస్ఐ అమలు ఆర్డర్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులందరీ శ్రేయస్సు కోరి ఈఎస్ఐ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈఎస్ఐ అమలుతో వర్సిటీ సిబ్బంది రాష్ట్రంలోని 17 కార్పొరేట్ దవాఖానల్లో చికిత్స పొందేందుకు అవకాశం ఉందని తెలిపారు. రిజిస్ట్రార్ రమేశ్‌బాబు మాట్లాడుతూ సిబ్బంది ఆరోగ్యమే తమకు ముఖ్యమన్నారు. అందులో భాగంగానే ఈఎస్ఐ అమలు నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. బోధనేతర సిబ్బందికి ఈఎస్ఐ అమలుపర్చడంతో పీయూ నాన్‌టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్య